కారం కారం కథా ప్రభ

**మహావృక్షానికి మాధవీలత అందాన్నిస్తుంది.
మహావృక్షం వికారంగా ఉన్నా లత అందంగా ఉంటే చాలు.
లత అందంగా లేకుంటే వృక్షం అందంగా ఉన్నా చాలదు.**

అందుకే నేనెప్పుడూ నా అందం గురించి ఆలోచించలేదు. అలాగని నేను కురూపినీ కాదు. అయిదడుగుల ఎనిమిదంగుళాల ఎత్తుకు తగిన హుందాతనంతో



చామన చాయ రంగులో - హీరోల గురించి కలలుకనే యువతులు కూడా సరిపెట్టుకోగల విధంగా ఉంటాను. అటుపైన - నా ఉద్యోగం ఉండనే ఉంది. ఇంజనీరును...

మగాడి జీవితం ఆడదాని చుట్టూ పరిభ్రమిస్తూనే ఉంటుంది. అయిదారేళ్ల వయసుదాకా అమ్మ కొంగు చాటున - అమ్మ చిటికెన వేలును పట్టుకుని తప్పటడుగులు వేస్తూ ఈ ప్రపంచంలో నా కెదురేమిటన్నంత ధైర్యంగా ఉండేవాణ్ని. నాకు నేనుగా బయట ప్రపంచంలో అడుగు పెట్టాక ఆ అనుభూతుల మాధుర్యాన్ని అమ్మతో పంచుకోవడంలో సంతోషం పొందేవాడిని. నా అనుభూతుల నింకెవరితో పంచుకున్నా అమ్మ దగ్గర కలిగే తృప్తి ఇంకెవరి దగ్గరా కలిగేది కాదు. ఎందుకంటే నేను చెప్పిన విశేషాలకు అమ్మ నాతో సమంగా చలించి పోయేది. ప్రతిరోజూ నేను చెప్పేది వినాలని కుతూహలంతో ఎదురు చూసేది. మిగతా వారితో అయితే ఎంతో కొంత నిర్లిప్తత ఉండేది.

కాలేజీలో చేరాక చదువు మీద దృష్టి పడింది. కానీ ఎక్కడైనా ఓ అమ్మాయి పలకరించినా, పలకరింపుగా నవ్వినా మనసు పులకరించేది. ఎవరు మెచ్చుకున్నా - ఓ ఆడపిల్ల మెచ్చుకుంటే కలిగిన తృప్తి ఉండేది కాదు. అయితే అప్పటికింకా వాళ్లే జీవితం కాలేదు. ఎన్నో ఆలోచనలలో వాళ్లదీ ఒక శాతం.

ఉద్యోగంలో చేరాక తనువు, మనసు తోడుకోసం తపించ సాగాయి. ఆ తోడు మగాడు కాదు - ఆడది. ఆ ఆడది తల్లి, చెల్లి కాదు - ప్రియురాలు ! ఆమె, నేను కలిసి గడిపే జీవితం గురించి ఆలోచించినపుడల్లా మహావృక్షం-మాధవీలత మధురంగా తలపుల్లోకి వస్తున్నాయి.

నాకిద్దరు మేనమామలున్నారు. ఇద్దరికీ కూతుళ్లున్నారు. ఇద్దరూ మాధవీలతల్లా ఉంటారు. ఇద్దరూ నాకు నచ్చారు. పెద్ద మామయ్య చిన్న కూతురికీ నాకూ జాతకాలు కుదరలేదు. చిన్న మామయ్య పెద్దకూతురికీ నాకూ జాతకాలు సరిపోయాయి. కానీ మేనరికం శాస్త్రప్రకారం తప్పని నాన్నగారంటారు. 'అందులో తప్పేముంది - మన సంప్రదాయం మనది - ఆలోచించండి' - అంటుంది అమ్మ. అమ్మ గట్టిగా అంటే నాన్నగారికీ అభ్యంతరం ఉండదు. కానీ అమ్మ నాన్నగారి


# -బెమ్మ

మనసును మెత్తపర్చడానికి కాక మామయ్యకు వినిపించేటంత గట్టిగా మాత్రమే అంటుంది.

మామయ్య ఆలోచించుకోవాలి. నాకు వచ్చే ఇతర సంబంధాలతో సమంగా తూగాలి. ఆయన కాశక్తి లేదు.

అమ్మ మామయ్యని కట్నం అడగదు 'అయిన వాళ్లను కట్నమెలా అడుగుతానూ, మేనరికం తప్పేమోనని ఆలోచిస్తున్నాను', అంటుంది. మామయ్య తెలివైన వాడే! "అయిన వాళ్లనుంచి కట్నమెలా తీసుకుంటానూ అనికాక - అయినవాళ్లను కట్నమెలా అడుగుతానూ' అంది అమ్మ. 'అయిన వాళ్లు కదా అని కట్నం ఎగేయకు' అన్న హెచ్చరిక అమ్మ మాటలో ఉందని గుర్తించాడు చిన్న మామయ్య.

ఇంకా పలు విధాల సూచించింది అమ్మ. ఎవరో "ఇంత కంటే ఇవ్వలేమంటే - గంతకు తగ్గ బొంతను చూసుకో" మందిట. ఒకరు 'జాతకాలు చక్కగా సరిపోయాయంటే - జాతకాలదేముందీ - గ్రహశాంతి చేయిస్తే ఏమైనా సరిపోతాయి - గ్రహశాంతికి డబ్బు కావాలి - అంతే" అందిట... చూచాయగా పెద్ద మామయ్య చిన్నకూతురు ఎందుకు తిరస్కరించబడిందో కూడా



...కోగల తప్పు

వసుంధర

చిన్నమామయ్యకు తెలిసేలా!

చిన్న మామయ్య కట్నం ఇవ్వాలనే అనుకుంటున్నాడు. కానీ అది గంతకు తగ్గ బొంతను వెతుక్కుందుకే పనికొస్తుంది. నా సంబంధం వదలుకుందుకు ఇష్టం లేక ఆయనోసారి నన్ను కదిపి చూశాడు.

నాకు జాతకాలంటే నమ్మకం లేదు. కట్నమంటే అసహ్యం. మరదలంటే ఇష్టం. కానీ ఈ పెళ్లి జరిగితే - మాకూ, మామయ్యకూ చెడిపోవడమే కాదు. నేనూ అమ్మా కూడా శాశ్వతంగా శత్రువులైపోతాం.

ఎందుకూ పనికిరాని బంధుత్వాన్ని ఏదోవిధంగా నిలబెట్టుకోవడం కోసం మామయ్య అడ్డదార్లు విడిచిపెట్టి తనకున్నదంతా అమ్మాలనుకున్నాడు. కానీ కూతురు ఒప్పుకోలేదు. తనకు గంతకు తగ్గ బొంత చాలనీ - ఆత్మ గౌరవమున్న ఆడపిల్ల ఇలాంటి పెళ్లి చేసుకోదనీ అంది.

చిన్నమామయ్య కూడా తెలివిగా అమ్మ దగ్గరకొచ్చి తన కూతురి మాట చెప్పి, "చిన్న పిల్ల, దానికి ప్రపంచం తెలియదు. కానీ పెద్దలు పిన్నల మాట వినాల్సిన రోజులివి. మన బంధుత్వం మరోతరం నిలబడుతుందనుకున్నాను. మనతోనే ఆగిపోతోంది. ఏం చేస్తాం?" అని వెళ్లిపోయాడు.

మరదలన్న మాటలు కొన్ని నన్ను బాధించాయి. 'నాకు వ్యక్తిత్వం లేదు. నిలువునా స్వార్థం. వగైరా... వగైరా...'

ఒక ఆడపిల్ల... వయసులో ఉన్న ఆడపిల్ల. వరసైన అందమైన ఆడపిల్ల. నాగురించి అలా అనుకోవడం అసంతృప్తిగా తోచి - ఒకసారి మరదల్ని కలుసుకున్నాను. మాట్లాడాను.

ముందు ఆమె అందాన్నీ ఆ తర్వాత సంస్కారాన్నీ, తెలివినీ పొగిడాను. మన సంప్రదాయం ఆడదాన్ని గౌరవిస్తుందనీ - ఆడదాన్ని గౌరవించడంలోనే మగాడి వ్యక్తిత్వ ముందనీ చెప్పాను.

"నువ్వు తప్పను. ఒప్పను. నేను అమ్మను గౌరవిస్తాను." అన్నాను.

"అమ్మను అంతా గౌరవిస్తారు. అమ్మ ఆలోచనల్లో తప్పుంటే ఆ తప్పును మాత్రం గౌరవించ కూడదు" అంది మరదలు.

"మేనరికం శాస్త్ర ప్రకారం తప్పు. అమ్మ ఆలోచనల్లో తప్పేముంది?" అన్నాను అనునయంగా.

మరదలు నావంక చూసి అదోలా నవ్వింది, "ఈ రోజుల్లో యువకులు అవకాశ వాదులని నా నమ్మకం. కాదని నువ్వు రుజువు చేసుకునే ఉపాయమొకటుంది - చెబుతాను. చేస్తావా?" అని "కంగారుపడకు - నన్ను పెళ్లి చేసుకోమని అడగనులే - మేనరికం తప్పని నేనూ నమ్మాలను కుంటున్నాను" అంది.

## బాలీవుడ్ బాణీ



### నిర్మాత అయిన జూహీ

నటులెందరో నిర్మాతలు, దర్శకులూ అవుతారు. ఆ కోవలోకి ఇటీవల నటి జూహీచావ్లా కూడా చేరి, జెఇసిఎల్ స్థాపించింది. అంటే జూహీచావ్లా కంపెనీ లిమిటెడ్. మాంచి కథ ఎన్నుకుని అర్జెంటుగా, చిత్రం నిర్మిద్దామని రవిరాయ్ అనే డైరక్టర్ని కూడా మాట్లాడుకుంది. కాని, నిర్మాణం ప్రారంభం కాదే! మాటి మాటికీ అన్నిట్లోనూ కల్పించు కుంటున్న జూహీ తల్లి అందుకు కారణమని పాపం, వాపోతున్నాడా డైరక్టరు. ఇలాగే జరిగితే, జూహీ మరో కొత్త డైరక్టర్ని కూడా చూసుకోవలసి ఉంటుందేమో!

మసూద్ అన్సారి

"చెప్పు!" అన్నాను కుతూహలంగా.

"రక్తసంబంధం లేకుండా జాతకాలు కలిసిన - మనవాళ్ల పిల్లని కట్నం లేకుండా పెళ్లి చేసుకో. అప్పుడు మనసు నొచ్చుకోకపోతే - నీ తల్లి గౌరవించ తగ్గది" అంది మరదలు.

"హమ్మ మరదలా!" అని మనసులో అనుకుని "ఈ విషయంలో నా ప్రయత్నం నేను చేస్తాను కానీ - నువ్వూ ఓ ప్రయత్నం చేయి. పెళ్లయి తల్లివయ్యాక నీ కొడుక్కి పైసా కట్నం లేకుండా పెళ్లి చేయి" అని వీడ్కోలు తీసుకున్నాను.

ఏడాది తిరక్కుండా ఆ మరదలి పెళ్లయి పోయింది. నాకే ఇంకా కాలేదు.

నాకిప్పుడు ఇరవై ఎనిమిదేళ్లు. పెళ్లి ఆలస్యమై పోతోందనిపిస్తోంది. అమ్మ మాత్రం మావాడికింకా పట్టుమని పాతికలేవు ఇంకా పెళ్లికేం తొందర అంటోంది. మరదలు చెప్పిన కారణాని క్కాక పోయినా అమ్మ మీద నాకు గౌరవం తగ్గుతోంది.

అలాంటి పరిస్థితుల్లో పద్మ పరిచయమయింది. నా అకౌంటున్న బ్యాంకులోకి ఆమె ఆఫీసరుగా వచ్చింది కొత్తగా. అకౌంట్లో ఏదో తేడా వచ్చింది. ఆఫీసర్ని కలవ మన్నాడు క్లర్కు. ఆ ఆఫీసరు పద్మ.

పద్మ నా పాస్‌బుక్కు మీద పూర్తి పేరు చూసి 'ఈ ఇంటిపేరు వాళ్లు మాకు దగ్గర బంధువులు - ఫలానా సీతారామయ్యగారు తెలుసా' అంది.

నా మనసు పులకరించింది. పద్మ గొంతు బాగుంది. పద్మ బాగుంది. అలా పలకరించడం బాగుంది.

ఫలానా సీతారామయ్యగారు నాకు తెలియదు. కానీ ఆయన పేరు చెప్పి పద్మ నాకు పరిచయమయింది. నేనా పరిచయాన్ని విడిచి పెట్టలేదు.

నాకు చదువుకున్న మరదళ్లుండడం లాభించింది. ఆధునిక యువతిని సంతోష పెట్టి ఆకర్షించే కబుర్లేమిటో నాకు తెలుసు. నేను పద్మతో బీచ్‌కి వెళ్లాను సినిమా కూడా చూశాను. తరచు ఇద్దరం కలుసుకునే వాళ్లం.

అమ్మాయి అందమైనది, చురుకైనది, హుందాతనం కూడా తక్కువ లేదు. ఆర్నెల్ల పరిచయంలో అనుకోకుండా ఏమోకానీ - కావాలని మేమిద్దరం ఒక్కసారి కూడా ఒకరినొకరం తాకలేదు.

నేను పద్మను ఆకర్షించడానికి వరకట్నాన్ని నిరసించాను. సంప్రదాయాల్ని ఏవగించుకున్నాను. పెద్దల ఆలోచనల్లో మార్పు తీసుకుని రావాలన్నాను.

పద్మ అన్నీ వినేది. నావంక అభినందన పూర్వకంగా చూసేది. తను మాత్రం అలాంటివి మాట్లాడక - సినిమాల గురించో, సాహిత్యం గురించో, రాజకీయాల గురించో మాట్లాడేది. ఆమె మాటలు ఆమె అవగాహనను చెప్పకనే చెప్పేవి.

ఇది నాకంత తృప్తిగా అనిపించలేదు. పద్మ నా ఆలోచనలనూ, వ్యక్తిత్వాన్నీ మాటల్లో మెచ్చుకుంటే బాగుండుననిపించేది. ఎదురు చూసి ఎదురు చూసి ఒక రోజున నే నామెను అడిగేశాను "వరకట్నం, సంప్రదాయాలు, పెద్దల ఆలోచనలు గురించి నీ అభిప్రాయమేమిట"ని!

అప్పుడు పద్మ ముఖం సముద్రమంత గంభీరంగా అయిపోయింది. "వాటి గురించి మాట్లాడ్డం నాకు చీరాకు. అంతా హిపోక్రసీ" అంది.

"అయినప్పటికీ నీకో అభిప్రాయమంటూ ఉంటుంది కదా!" అన్నాను.

"ఉంది. అది నేను చెప్పను. చేసి చూపిస్తాను...' ' అంది పద్మ.

"అంటే?"

అప్పుడు పద్మ నవ్వింది, "వరకట్నాన్ని చట్టం నిషేధించింది. సంఘం తప్పు పట్టింది. యువతరం నిరసించింది. ప్రయోజనమేమిటి? కట్నం పెళ్లిళ్ల జరుగుతూనే ఉన్నాయి. కట్నం లేక పెళ్లిళ్లాగి పోతూనే ఉన్నాయి. వరకట్న సమస్యకు ఉడతాభక్తిగా నేను చూపగల పరిష్కారం ఒక్కటే - నా పెళ్లికి పైసా కట్నం ఉండదు. కట్నం తప్పని సరైతే నాకు పెళ్లి ఉండదు" అందామె.

ఉలిక్కి పడ్డాను. అంతలోనే లెక్కలు వేశాను.

పద్మ జీతం నా జీతం కంటే ఎంతో తక్కువ కాదు. పద్మ అందం నా కోర్కెలను మించింది. పద్మ సంస్కారం ముచ్చటైనది.

కట్నం లేకుండా పద్మను పెళ్లి చేసుకుందామా

- పెద్దల నెదిరించడం వల్ల నాకు లాభమే తప్ప నష్టం ఉండదు.

"మన ఆదార్శాలింత చక్కగా సరిపోయాయి. మనం పెళ్లి చేసుకుంటే బాగుంటుందని నా ఉద్దేశ్యం - నీ అభిప్రాయం చెప్పు" అన్నాను.

పద్మ ఉలిక్కి పడలేదు. ఇలా నేనడగుతానని ఊహించినట్లే ఉంది. వెంటనే గొంతు సవరించుకుని "నువ్వంటే నాకిష్టమే! అయితే నేను సంప్రదాయానికి వ్యతిరేకిని కాను. కొన్ని కట్టుబాట్లు, పద్ధతులు జీవితానికి కొత్త అర్థాన్నిస్తాయి. వరకట్నం దురాచారం కాబట్టి నిరసిస్తున్నాం. సంప్రదాయంలో సదాచారాలను పాటించడంలో ఆనందముంటుంది. తృప్తి ఉంటుంది" అందామె.

ఆమె రిజిస్టర్డు వివాహానికి సిద్ధంగా లేదు. ఇరు పక్షాల పెద్దలూ మాట్లాడుకుని పెళ్లిని సంప్రదాయ సిద్ధంగా జరిపించాలి.

మాకు పెళ్లిచూపులైపోయాయి. వధూవరులు పరస్పరం ఇష్టపడ్డాం. ఆ విషయం తెలియ బరుస్తూ ఇద్దరం ఇళ్లకు ఉత్తరాలు రాశాం.

పెద్దలు కలుసుకున్నారు. ముహూర్తాలు నిశ్చయించారు.

వ్యవహారం అంతవరకూ వచ్చాక అమ్మంటే నాకు అపారమైన గౌరవం కలిగింది. ఇంటికి వెళ్లినపుడు అదే పనిగా మెచ్చుకున్నాను.

అమ్మ నవ్వి "నేనే నిన్ను మెచ్చుకోవాలి. కోడలు బంగారు గుడ్లు పెట్టే బాతు. ఆపైన యాభైవేలు కట్నం-" అంది.

"కట్నమా?" ఆశ్చర్య పడ్డాను.

"అవును. కట్నం తీసుకోకపోతే నలుగురిలో నీకే పరువు తక్కువ. మామూలుగా అయితే లక్షకు తగ్గే వాళ్లం కాదు. కానీ ఇక్కడ యాభైవేలకు సర్దుకున్నాం."

"ఈ విషయం పద్మకు తెలిస్తే?" కంగారుగా అన్నాను.

"ఆ అమ్మాయి గురించి తలిదండ్రులూ బాధపడ్డారు. కట్నమివ్వకపోతే పెళ్లికాదని ఎంత చెప్పినా వినదుట. ఇంక పెళ్లి కాదని బెంగపెట్టుకున్న సమయంలో మన సంబంధం వచ్చిందట. ఎంతో సంబరపడి యాభైవేలూ సంతోషంగా ఇచ్చారు. పిల్లకు తెలియనివ్వద్దని మరీ మరీ చెప్పారు." అంది అమ్మ.

నేను తెల్లబోయాను. భయపడ్డాను.

పద్మ నా గురించి ఏమనుకుంటుంది?

అమ్మ నా ఇబ్బందిని గ్రహించినట్టే ఉంది. పిలిచి- మాట్లాడి-లాలించి హమ్మయ్య- నువ్వు కట్నం తీసుకున్నావని కాదు. పద్మ ఏమనుకుంటుందీ అనే కదా బాధపడుతున్నావు అంది.

అది వ్యంగ్యంలా అనిపించింది నాకు. కానీ కాదు. అమ్మ నిజంగానే తేలికపడింది. నాకు లౌక్యం బోధించింది.

పదవిపోయిందని రాజకీయనాయకుడు పార్టీ విడిచిపెడతాడు. తనకు పదవి మీద కాంక్ష లేదనీ ప్రజలను మోసగించే వారితో చేతులు కలపలేక పార్టీ విడిచిపెట్టాననీ అంటాడు. మళ్ళీ పదవి లభిస్తే - 'హోమ్ కమింగ్' అంటాడు.

భార్యపోతే భోరున ఏడ్చి నెల తిరక్కుండా ఇంకో పెళ్లి చేసుకుని - నాకోసం కాదు, నా పిల్లల కోసం ఈ త్యాగం' అంటాడు మగాడు.

కట్నం వద్దంటూ ఆదర్శాలు పలికి కట్నం తీసుకున్నాక - 'నాకు తెలియకుండా నా తలిదండ్రులీ పని చేశారు. సిగ్గుతో తలెత్తు కోలేకపోతున్నాను' - అనో - 'పరిస్థితులలాంటివి, తప్పని సరి అయి తప్పటడుగు వేశాననో' అంటాడు ఆధునిక యువకుడు. స్వార్థంతోటీ, లౌక్యంతోటీ కలిపే పద్ధతులివి. అమ్మ నాకు ఈ మూడింటి గురించీ చెప్పి. 'తప్పంతా మా మీదకు నెట్టేసెయ్. పద్మ దగ్గర పశ్చాత్తాపంతో కుమిలిపో. అదైనా విషయం బయట పడితేనే లేకుంటే పెళ్లి కాగానే ఇల్లు, కారు కొను క్కో! ఇద్దరి సంపాదనతో ఎంత లోనైనా తీర్చవచ్చు. మాకేం మీ డబ్బు కావాలి కనుకనా!" అంది

## బాలీవుడ్ బాణీ



### శ్రీదేవి వివరణ

'యుగ్ పురుష్' చిత్రంలో ముందు శ్రీదేవిని తీసుకుని మళ్లీ తీసేసిన సంగతి అందరికీ తెలిసిందే. దీన్ని పలువురు పలు విధాలుగా వ్యాఖ్యానించారు. కొందరైతే నానా పటేకర్ తనకు మనీషా కోయిరాలను హీరోయిన్ చేయమన్నాడనీ, శ్రీదేవికి ఉద్వాసన జరిగిందనీ అన్నారు. మరికొందరేమో, ఇటీవల విడుదలైన శ్రీ చిత్రాలన్నీ విజయం సాధించలేదు కనుక, వదులుకున్నారన్నారు. అసలు కారణమేమిటో ఎవరికీ తెలియలేదు, శ్రీదేవే స్వయంగా చెప్పేదాకా. "నాకిచ్చిన పాత్ర అంత బాగా లేదు. అదో వేశ్య పాత్ర. నాక్కొన్ని అభిప్రాయా లున్నాయి అటువంటి పాత్రలు చేసే విషయం లో. కనుకనే వద్దన్నాను" అంటూందామె.

మసూద్ అన్సారి

నాకు తరణోపాయం కనబడింది కానీ భయంగానే ఉంది.

పద్మ ఇలాంటి ఆలోచనల్లో నాకంటే తెలివైనది. తన నిర్ణయాలు ఖచ్చితమైనవి. హిపోక్రసీ ఉండదు.

తాత్కాలికంగా నేనూరుకున్నాను. మా పెళ్లి జరిగిపోయింది. ఆ తర్వాత మూడు నెలలు మా ఇద్దరికీ ప్రపంచం కనబడలేదు. ఏం చేశామో, ఎక్కడ మసలుతున్నామో, స్పృహ లేకుండా అనుక్షణం ఒకరినొకరు తల్చుకుంటూ కాలం గడిపాం. మూడు నెల్ల తర్వాత వాస్తవ ప్రపంచం కనబడసాగింది. తర్వాత క్రమంగా పూర్తిగా వాస్తవానికి వచ్చాం.

పద్మ ఇంట్లో పనులను విభజించింది. మొత్తం పనులను ఇద్దరూ పంచుకున్నాం. అలా చాలా బాగుండేది.

మొత్తం ఖర్చుల్ని కూడా ఇద్దరం పంచుకున్నాం. నావంతుకు మించి ఎక్కువ నా దగ్గర తీసుకునేది కాదు పద్మ. తన వంతుకి మించి ఎక్కువ ఖర్చు చేసేది కాదామె.

ఇది నాకు నచ్చలేదు. మేమిద్దరం కలిసి ఉమ్మడి వ్యాపారం చేస్తున్నట్లుంది తప్ప సంసారం చేస్తున్నట్లు లేదు నాకు.

పద్మకు నేనేమైనా బహుమతిగా కొంటే ఆ ఖర్చు నాది. ఆమె నాకు బహుమతినిస్తే అదామె ఖర్చు. పండుగ బట్టలు మాత్రం ఉమ్మడి ఖర్చు.

"నీ జీతం, నా జీతం ఒక చోట ఉంచుదాం, నువ్వూ, నేనుగా కాక మనం మనంగా కలిసి జీవిద్దాం" అన్నాను నేనొక రోజున.


"భార్య భర్తలిద్దరూ సంపాదించుకుంటు న్నప్పుడు మనసులు కలుస్తాయి కానీ జీతాలు కలవ్వు. ఎందుకంటే సంసారం బాధ్యత ఇద్దరిదీనూ- బాధ్యత జీతంతో ముడిపడి ఉంది. జీతాలు కలిస్తే నీకు తాగాలనిపించొచ్చు. క్లబ్బనిపించొచ్చు. నాకు చీరలనిపించొచ్చు. నగలనిపించొచ్చు" అంది పద్మ.

ఆమె ఉద్దేశ్యం నాకర్థం కాలేదు. ఏమంటుందోనని ఇల్లు కొందామన్నాను.

"ఇల్లు కావాలంటే నువ్వు కొనుక్కో. నా ఉద్యోగం ఒక ఊరికి స్థిరం కాదు. ఏ ఊళ్లో ఇల్లు కొంటాం? అలాగని అద్దెకిస్తే వసూళ్లు తిన్నగా ఉండవు. ఇల్లు మంచి పెట్టుబడికాదు. రిటర్న్ తక్కువ. ఇల్లు కొందామనుకుంటున్న డబ్బుని ఇన్వెస్ట్ చేస్తే - ఇళ్ల ధర కంటే వేగంగా పెరుగుతుంది" అంది పద్మ.

కారు కొందామన్నాను.

"పాత కారైతే లక్ష. కొత్త కారు రెండు లక్షలు. మనం చాలా ఏళ్లు వాడతాం కాబట్టి కొత్త కారే కొనాలి. సిద్ధంగా డబ్బు లేదు కాబట్టి అప్పు చేయాలి. వడ్డీ తక్కువుండదు. ప్రతి నెలా నువ్వూ నేనూ కలిపి అయిదువేలైనా కట్టకపోతే అప్పు




త్వరగా తీరదు. ఆపైన కారు గురించి నెలకు వెయ్యి తక్కువ కాదు. నేను అంత డబ్బు కట్టగల స్థితిలో లేను. నువ్వంటే చెప్పు" అంది పద్మ.

పద్మ జీతం తక్కువేం కాదు. మా ఇంటి ఖర్చు లెక్కువాకాదు. తనలా అనగానే నేను అప్రయత్నంగా, "నీ వాటాలోను నువ్వు కట్టగలనంటే కారు కొనుడం కష్టం కాదు మనకి. నీ జీతం తక్కువేం కాదు. నువ్వు లోను కట్టనూ గలవు" అన్నాను.

"కట్టలేను" అంది పద్మ.

"ఎందుకని?"

"ప్రతి నెలా నేను మా నాన్న పేరున డబ్బు పంపుతున్నాను...."

"ఎందుకు?" అన్నాను అప్రయత్నంగా.

పద్మ నవ్వి "మీ ఉ మీ నాన్నగారికి పంపితే నేను ఎందుకూ అనడగను సరా?" అంది

ఏమనాలో నాకు తెలియలేదు..కానీ నా అహం దెబ్బతింది "ఈ ఇల్లు నాది. ఈ సంసారం నాది. నేను చెప్పినట్లు వినాల్సిన భార్య నన్ను శాసిస్తుందా?

కానీ ఆమె నేను చెప్పినట్లు వింటుందా? 'ఈ ఇల్లు నాది. ఈ సంసారం నాది' అని తనూ అనగలదు కదా!

అట్నించి నరుక్కురావాలని, "నేను మా నాన్నగారికి పైసా కూడా పంపను అప్పుడు!" అన్నాను.

"మీరు ఒక్కసరిగా పంపారు. నేను వాయిదాల పద్ధతిలో పంపుతున్నాను. అంతే తేడా!" అది పద్మ.

"నేనెప్పుడు పంపాను?" అన్నాను ఆశ్చర్యంగా

అప్పుడు పద్మ నన్ను స్థిమితంగా కూర్చోమంది.

"మీ వాళ్ళు మీ దగ్గర దాచగలిగారు కానీ మా వాళ్ళు నా దగ్గర దాచలేకపోయారు. మన పెళ్లికి యాభై వేలు కట్నం- మీ వాళ్లడిగారు. మా వాళ్ళిచ్చారు..."

"నేను నిజంగా ఉలిక్కిపడ్డాను. నటించాల్సిన అవసరం లేకుండా! నాకాశ్చర్యం ఎందుకంటే పద్మకీ విషయమెలా తెలుసా అని!

పద్మ నన్ను పరీక్షగా చూసి- "పెళ్లికి ముందే నాకీ విషయం తెలిసింది. అమ్మానాన్నా నా కాళ్ళు పట్టుకుని బ్రతిమాలడానికి సిద్ధపడడంతో కాదనలేకపోయాను.... " అంది.

"నువ్వు వెంటనే నాకీ విషయం చెప్పాల్సింది...' ' అన్నాను ఆవేశాన్ని కొని తెచ్చుకుంటూ.

"చెప్పడం వల్ల లాభమేమిటి? సిగ్గుతో నీ తల వంగిపోవాల్సిందే తప్ప తల్లిదండ్రులనె దిరించగలవా? మన పెళ్లియినా ఆగాలి తప్ప కట్నం ఆగుతూందా? వ్యవహారమంత వరకూ వచ్చాక అదరికీ తలవంపే కదా!" అంది పద్మ.

"అలాగని ఆదర్శాలను త్యాగం చెస్తామా? ఒక ఆశయం ముందు అయిన వాళ్లను మాత్రం లెక్కచేయడమెందుకు?" అన్నాను. కానీ మనసులో నాకు చాలా సంతోషంగా ఉంది. పద్మ సర్దుకుపోతే నాకు వరకట్నం నిషేధమేం కాదు. ఆమె నా మాటలనెలా ఖండిస్తూందో తెలుసుకోవాలని ఉంది.

"ఆశయాలకు ఆవేశం కాదు- వివేకం ప్రధానం. దిద్దుకోలేని తప్పు. మన పెళ్లి కట్నంతోనే జరిగింది. ఇప్పుడు విడాకులు పుచ్చుకుని ఇంకోసారి కట్నం లేకుండా పెళ్లి చేసుకోలేం కదా!" అన్నాను.

"దిద్దుకోవాలనుకుంటే ఇది దిద్దుకోగల తప్పే- " అంది పద్మ

"ఎలా?"

పద్మ ఆలోచనల్లో గజిబిజి ఉండదు. హిపోక్రసీ ఉండదు.

వరుడి తల్లిదండ్రులు కట్నం తీసుకుంటారు. అందులోనే కొంత డబ్బు పెట్టి వధువుకు నగలు చేయిస్తారు. వచ్చిన బంధువులకు బట్టలు పెడతారు. పెళ్లిఖర్చులన్నీ అందులోంచే సర్దుకుంటారు. అంటే ఆడ పిల్ల పెళ్లి చేసేవారు ఇలాం టి ఖర్చులు రెండు వైపుల్నించీ భరిస్తున్నారు. అందుకే వరుడి తరపు వారు కట్నం డబ్బును బాధ్యతారహితంగా ఖర్చు పెడతారు. కట్నం లేదంటే ఆడపిల్లకు నగలుండవు. పెళ్లి వారికి ఇతర వృధా ఖర్చులుండవు. అదంతా ఆడపెళ్లి వారిక ఆదా....

"ఇన్నీ తెలిసీ మీ వాళ్లు నిర్దాక్షిణ్యంగా కట్నమడిగారు. నీకది ఇష్టం లేదని తెలిసీ అడిగేరు. విషయం నీకు తెలిస్తే పెళ్లయినా ఆగిపోతుంది. కుటుంబాలైనా విడిపోతాయి. అందుకని నేను వివేకంగా ఆలోచించాను. ఆదర్శ వాదులమైన మనం ఒకటై జీవిస్తాం. ఆదర్శ కుటుంబాన్ని నడిపిస్తాం. ఆదర్శ సంతానాన్ని సృష్టిస్తాం. ఆదర్శాలు లేని పెద్దల్ని అలాగే ఉండనిద్దాం! కట్నంగా తీసుకున్న డబ్బు నీ వాళ్లకు నువ్విచ్చావనుకుందాం. తల్లిదండ్రుల పట్ల కొడుకుగా నీకా బాధ్యత ఉంది. నువ్వు నీ తల్లిదండ్రుల పట్ల నిర్వహించిన బాధ్యత నేనూ నా తల్లిదండ్రుల పట్ల నిర్వహిస్తున్నాను. వాళ్లు నీ వాళ్ల కిచ్చిన కట్నం డబ్బు నేను నా బ్యాంకు నుంచి అప్పుగా తీసుకున్నాను. నెలనెలా వాయిదా కడుతున్నాను.... పెద్దల సరదా తీరింది. మన ఆదర్శం నిలబడింది. ఎలా ఉంది?"

ఏమంటాను?

నన్ను పెళ్లాడిన తప్పుకి - నా తప్పుని నా వాళ్లకంటగట్టి నన్ను ఆదర్శ పురుషుణ్ణి చేసింది పద్మ. ఇక ముందైనా నాకు నేనుగా నా వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకోవాలి. అంతకు మించి ఏం చేయగలను?

ఒకతరం తప్పు చేస్తోంది. ఆ తరం చేసే తప్పును- ఆ తరాల్ని గౌరవించే నవతరం కొనసాగిస్తూ అది దిద్దుకోలేననుకుంటోంది.

త్రికరణ శుద్ధిగా తప్పును దిద్దుకోవాలనుకునే వారికి పద్మ చెప్పే ఉపాయం ఉండనే ఉంది. ఈ ఉపాయం కొత్తది కాదనుకునే వారు రెండు ప్రశ్నలకు సమాధానమివ్వాల్సి ఉంటుంది.

ఈ ఉపాయాన్ని పాటించిన వారింత వరకూ ఒక్కరైనా ఉన్నారా?

లేకుంటే వరకట్నం దురాచారానికి మరో తరాన్నెందుకు తప్పు పడుతున్నారు?

"పద్మా! థాంక్యూ... ఒక నుంచి నేను నీ అడుగు జాడల్లో నడుస్తాను..." అన్నాను. సతి అడుగుజాడల్లో పతి.....

"ఆ మాటన్నావు.... ఇకనీ అడుగుజాడలే నా అడుగు జాడలు..." అంది పద్మ.